నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 2 ఏప్రిల్ 2023



జీపీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం ఉపాధి హామీ పథకంలో మంజూరైన20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి సర్పంచ్ శ్రీనివాసులు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు.ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ ఏఈ రాబర్ట్,పంచాయతీ కార్యదర్శి రాదమ్మ,వార్డు మెంబర్లు దస్తయ్య, ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వేతన..వెతలు

- అతిథి అధ్యాపకుల అవస్థలు
- అతిథులకు జీతాల్లేవ్
- ఏడాది ముగుస్తున్నా తీరని వేతనాల ఘోస
- కాంట్రాక్టు లెక్చరర్ల బదిలీలతో కొత్త తలనొప్పి
- 1654 మంది అతిథుల జీవితాలు దుర్భరం
- కమిషనర్‌కు పట్టదు... ప్రభుత్వం స్పందించదు
- అతిథి అధ్యాపకులకు వేతనాలు చెల్లించాలి : గెస్టు అధ్యాపకుల జెఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఐలు సదానందం గౌడ్

మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లయింది.అతిథి అధ్యాపకుల పని. ఇప్పటికే వేతనాలు లేక అవస్థలు పడుతున్న వీరు బదిలీలతో మరింత ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేటు స్థాయి విద్య అందిస్తామని ఒక వైపు చెబుతూ.. మరోవైపు కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు ఆరేండ్లుగా వేతనాలు ఇవ్వడం లేదంటే ప్రభుత్వ విద్యపై పాలక వర్గాలకు ఉన్న చిత్త శుద్ధి ఏపాటిదో మనకు అర్థం అవుతోంది. కాంట్రాక్టు లెక్చరర్ల బదిలీ ప్రక్రియను చేపట్టడంతో అతిథి అద్యాపకులకు కొత్త ఆరునెలలుగా వేతనాలు లేకుండా విధులు నిర్వహిస్తున్న అతిథుల విషయంలో ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదు. ఇటు బోరు కమిషనర్ పట్టించుకోవడం లేదు. దీంతో వీరి కుటుంబాలు ఆర్థిక సమస్యలతో చిన్నాభిన్నం అయ్యాయని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నేడు ప్రభుత్వ కాళాశాలు బలోపేతంగా ఉండి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయంటే అందులో అతిథి అధ్యాపకుల పాత్ర ఎంతో ఉంది. విద్యాసంవత్సరం ప్రారంభంలో ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తారు. నాణ్యమైన విద్య అందించి పోటీ పరీక్షలకు తయారు చేస్తామని హామీ ఇస్తారు. కళాశాలలు మూత పడకుండా విద్యార్థుల సంఖ్యను పెంచెందుకు కృషి చేసి ప్రయివేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 405 ప్రభుత్వ కళాశాలల్లో 1654 మంది అధ్యాపకులున్నారు. 10 ఏండ్లకు పైగా కార్పోరేటు స్థాయిలో సమర్థవంతంగా బోధిస్తున్నారు. ఒక వైపు కళాశాలలో బోధనలు చేస్తూనే మరోవైపు నూతన వచ్చే విద్యార్థులను చేర్పించే పనిలో ఉంటారు.ఈ ఏడాది ఊహించని విధంగా లక్షమందికి పైగా విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. ఇంత సేవలు చేస్తున్నా... ఆరునెలలుగా వీరికి ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. వేతనాలు లేక పోవడంతో వీరు ఇంటి అద్దె, బడిఫీజులు, పాలు, ఇఎంఐ, తధితర ఖర్చుల కోసం ప్రయివేటు అప్పులు చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు.



పుండు మీద కారం చల్లినట్లుగా

కాంట్రాక్టు అధ్యాపకుల బదిలీలు పుండుగా కారం చల్లినట్లుగా అయ్యింది. ప్రభుత్వ కళా శాలలో పనిచేస్తున్న వారిని రెగ్యులరేజేషన్ చేస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు వారిని బదిలీ చేస్తోంది.దీంతో బదిలీపై వచ్చిన వ్యక్తి స్థానంలో ఉన్న అద్యాపకులకు స్థానం లేకుండా పోతుంది. బదిలీ చేస్తే ఎవరికి అబ్యంతరం లేదు. అయితే అతిథి అధ్యాపకుల స్థానంపై ఒక నర్ణయం చేయల్సి ఉంది. బదిలీపై వెళ్లిన స్థానంలో తిరిగి అతిథి అద్యాపకులకు అవకాశం ఇవ్వాలని అద్యాపక సంఘాలు కోరుతున్నారు.



పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ముఖ్యంగా ఆరునెలలుగా వేతనాలు లేక అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పెరుగుతున్న ధరలకు వచ్చే అరకొర వేతనాలు ఉపాధ్యాయులను పీడిస్తున్నాయి.ఆరు నెలలుగా వేతనాలు లేకపోతే జీవనం సాగించడం కష్టం. దీనికి తోడుగా కాంట్రాక్టు లెక్చరర్ల బదిలీలను చేపట్టం. మరింత కుంగదీస్తోంది. ఇప్పటికైనా బదిలీ అయిన స్థానంలో ఉన్న ఖాళీలను తిరిగి అతిథి అధ్యాపకుల చేత భర్తీ చేయాలి. వెంటనే వేతనాలు విడదల చేయాలి. లేనిచో మరో ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తోంది.

ఐలు సదానందం గౌడ్, అతిథి అధ్యాపకుల సంఘం జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలి : ఎస్పీ

నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల జాతీయ రహదారి సమీపంలోని ఫ్లైఓవర్ దగ్గర ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని జిల్లా ఎస్పీ నరసింహ స్థానిక పోలీసులను ఆదేశించారు. శనివారం జడ్చర్ల పట్టణం జాతీయ రహదారి సమీపంలో బ్లాక్ స్పాట్‌ను ఆయన పరిశీలించారు. ద్విచక్ర వాహనదారులు దూర ప్రయాణాలు చేసే భారీ వాహనాలు నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ రమేష్ బాబు ,పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

మహిళా సాధికారత కోసం బీజేపీ కృషి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

భారతీయ జనతా పార్టీ దేశంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అశ్విని జీజికర్ అన్నారు. శనివారం ఆమె జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల సంక్షేమం కోసం ఉచితంగా ఉజ్వల గ్యాస్, మరుగుదొడ్ల నిర్మాణం, సుకన్య సమృద్ధి యోజన పథకం, బేటి బచావో బేటి పడావో, గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో 6000 నగదును మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. దేశంలో ముస్లిం మైనారిటీ మహిళలు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి త్రిపుల్ తలాక్ చట్టాన్ని నిషేధించడంతో వారికి విముక్తి కలిగిందన్నారు. దీంతో వారి గౌరవం ఇంకా పెరిగింది అన్నారు. ముస్లిం, హిందూ, క్రిస్టియన్ వేరు వేరు దేశంలోని మహిళలు అంతా ఒకటేనని అందరికీ సమాన న్యాయం జరగాలని భావనతో ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని కొనియాడారు. మహారాష్ట్రలోన బిజెపి ఉప ముఖ్యమంత్రి పడ్నవిస్ ఉన్నారు. వారి సహకారంతో మహిళల అభివృద్ధి కోసం బడ్జెట్లో 50శాతం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. తెలంగాణలోను బిజెపి ప్రభుత్వం వస్తే ఇక్కడున్న మహిళలకు ఆర్థికంగా ,రాజకీయంగా , సామాజికంగా న్యాయం జరుగుతుందన్నారు. దేశమంతట కేంద్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకించి కేటాయించిన పథకాలను పొందిన వారితో సెల్ఫీ ఫోటో కార్యక్రమం జరుగుతుందన్నారు. కోటి సెల్ఫీ ఫోటోల లక్ష్యం పెట్టుకుని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా లబ్దిదారులతో సెల్ఫీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతుందన్నారు. అనంతరం మహబూబ్నగర్ గ్రామీణ మండలంలో అప్పయిపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను, హన్వాడ మండలంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండల పద్మ. బిజెపి జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ వర్దన్ రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి.జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మవేని. జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ సాహితీ రెడ్డి. జిల్లా కార్యదర్శి నిరంజన్ అమ్మ. సరోజ. మహిళా మోర్చా జిల్లా కార్యదర్శులు విజయలక్ష్మి. యాదమ్మ .మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు బాలిస్వరి. సబిత. తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యకర్తలతో బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర మహిళా జనరల్ సెక్రెటరీ అశ్విని జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మాచారి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా అశ్విని మాట్లాడుతూ మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలు ప్రతి గ్రామంలో సైనికులు లాగా పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ,అంజన బుచ్చారెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి , పలువురు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన



నవతెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ రూరల్ గ్రామపంచాయతీ దివిటిపల్లి నందు గౌరవ సర్పంచ్ జరీనా బేగం ఆధ్వర్యంలో ఆరోగ్య పోషణ అవగాహన గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ, ఐసీడీఎస్ సూపర్వైజర్ ,గ్రామ సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు గర్భిణీ స్త్రీలు ఉన్నారు.

విద్యార్థుల మరణంపై సమగ్ర విచారణ జరపాలి: ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ- వనపర్తి

నిజామాబాద్ వైద్య కళాశాలలో నెల రోజులలో ఇద్దరు వైద్య విద్యార్థుల అనూహ్యమరణం పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ కార్యదర్శి గోకం వంశీ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ ఆఫీస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరి 25న ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థి హర్ష, మార్చి 31న సెకండ్ ఇయర్ విద్యార్థి సనత్ (21) మరణించటం యాదృచ్ఛికంగా భావించలేమన్నారు.ఏదో జరుగుతుందన్నారు. సనత్ తల్లిదండ్రులు తమ బిడ్డ పిరికివాడు కాడని, మరణం పై అనుమాన వ్యక్తం చేశారని గుర్తు చేశారు.ఈ పరిస్థితి కొనసాగితే ఆ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన ఏ స్థాయిలో ఉంటుందో ఊహకందనిదన్నారు. తమ పిల్లలకు కళాశాలలో భద్రత ఉంటుందన్న నమ్మకం పోతుందన్నారు. ప్రభుత్వం తక్షణం విచారణ ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి విజయ్, నాయకులు భాను సాగర్, భాను ప్రకాష్, వెంకటేష్ పాల్గొన్నారు.

'2 నుంచి పూలే అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్ర '

మహబూబ్ నగర్ : ఎప్రిల్ నెలలో మహనీయుల జయంతులను పురస్కరించుకొని ఎప్రిల్ 2 నుంచి 14 పూలె.అంబేద్కర్.సందేశ్ బైక్ యాత్ర నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్య లు మల్లెల మాణిక్యం రాజు తెలిపారు. శనివారం బైక్ యాత్రల కరపత్రాలన్ని సీఐటీయూ జిల్లా కార్యాలయం దగ్గర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు మల్లెల మాణిక్యం రాజు మాట్లాడుతూ మహనీయుల జయంతులు పురస్కరించుకొని జిల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం భారత రాజ్యాంగం రిజర్వేషన్లు.ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడు కోవాలని గ్రామాలలో దళిత యువతీ యువకులను చైతన్యం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని సూత్రాలను తొలగిస్తుం దన్నారు. దళిత గిరిజనులకు రిజర్వేషన్ లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని మండిపడ్డారు.రాజ్యాంగం స్థానంలో మనుస్మృతినిటాలని చూస్తుందని మండిపడ్డారు.దీని ప్రభావమే దేశవ్యాప్తంగా దళితుల పై దాడులు, హత్యలు అత్యాచారాలు, జరుగుతున్నాయని తెలిపారు.దళిత యువతీ యువకులు బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ 2న జడ్చర్ల మండలం నాగసాలలో యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఏం కురుమయ్య, పట్టణ కార్యదర్శి ఆదివిష్ణు, నాయకులు రాములు, వెంకట్రాములు, మొగులయ్య ,శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.



దొంగాల ముఠా ఆరెస్టు



- డబ్బులు రెట్టింపు చేస్తామంటూ ప్రజలు మోసం చేస్తున్న ముఠా
- 3 వాహనాలు 2,500 నకిలీ కరెన్సీ కట్టలు స్వాధీనం
- జిల్లా ఎస్పీ నరసింహం

మహబూబ్ నగర్ : సులభంగా డబ్బు సంపాదించాలనుకునే వారి అత్యాశ, బలహీనతలే పెట్టుబడిగా చేసుకుని అలాంటి వారిని టార్గెట్ చేసి భారీ ఎత్తున మోసాలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఓ ముఠాను జడ్చర్ల సిఐ జములప్ప బృందం మున్ననూర్ చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మోసానికి పాల్పడ్డ ముఠాను మీడియా ముందు ప్రవేశపెట్టి కేసుకు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లాకు చెందిన రంగస్వామి అనే వ్యక్తి ఒక ముఠాను ఏర్పాటు చేసుకొని డబ్బుపై అత్యాశ కలిగిన అమాయక ప్రజల్ని టార్గెట్ చేసుకొని మోసాలకు తెర చేశారని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండల వాసులతో పరిచయాలు పెంచుకొని కొంత మొత్తంలో డబ్బులు తమకు ఇస్తే తమతో ఉన్న టెక్నాలజీతో వాటిని రెట్టింపు చేసి ఇస్తా మని నమ్మబలికి దాదాపు 71 లక్షల మేర బాధి తుల నుండి వసూలు వసూలు చేశారని వారు అన్నారు. బాధితులతో డబ్బులతో పాటుగా వాహ నాన్ని కూడా బలవంతంగా తీసుకెళ్లారనీ ఎస్పీ తెలిపారు. రెట్టింపు చేసి ఇస్తామన్న డబ్బులు కాదు కదా తీసుకున్న అసలు కూడా ఇవ్వకపోవడంతో అనుమానం వచ్చిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని వారు అన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తాము నేర పరిశోధన చేస్తున్న క్రమంలో ఈ తెల్లవారుజామున అలాంటి ప్రయత్నంలోనే మిడ్జిల్ మండలానికి నేరస్తులు వస్తున్న క్రమంలో మున్ననూరు చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాళ్ళ పని ఈ ముఠాను పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు.. విచారణలో ఏ1 నిందితుడు రంగస్వామి బాధితులతో వసూలు చేసిన డబ్బులతో తమ స్వగ్రామంలో 4.8 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఏ2 నిందితురాలు భార్గవి పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు,, నిందితుల నుండి మూడు వాహనాలు 2000, 500 రూపాయల నకిలీ కరెన్సీ నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ధరకు ఏ వస్తువునైన విక్రయించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే అందులో కచ్చితంగా మోసపూరిత కోణం దాగి ఉంటుందని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సందర్భంగ ప్రజలకు సూచించారు. అనంతరం నిందితులను వలపన్ని పట్టుకున్న జడ్చర్ల మిడ్జిల్ పోలీస్ స్టేషన్లో సిబ్బందిని రివార్డుతో సత్కరించారు.



స్వయం సహాయక సభ్యులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని మండల మహిళా సమైక్య స్వయం సహాయక సభ్యులకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహి ళలకు వైద్య పరీక్షలు మండల వైద్యా ధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలను సేకరించారు. అనంతరం వారికి పౌష్టికాహారం ఆరోగ్య సేవల పట్ల డాక్టర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ల్యాబ్ సిబ్బంది మండల మహిళా సమైక్య సిబ్బంది శ్రీలత, సిసి వీరయ్య స్వయం సహాయక బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్టాపన



నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో నేడు ఆదివారము ఇందిరా గాంధీ విగ్రహ ప్రతిష్టాపనను ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆవిష్కరిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రేచింతల గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని, ఏర్పాట్లను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కే. ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి ,అఫీషియల్ పర్సన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, రేచింతల నాయకులు మాజీ జెడ్పిటిసి బాలకిస్టాన్న, మహిళా మండల సభ్యురాలు వరలక్ష్మి, ఆత్మకూరు మండల సీనియర్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవకు మారుపేరు ఉప్పల వెంకటేష్



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

- నిస్వార్థ సేవకు నిలువెత్తు సాక్ష్యం

దేవుడు సమాజంలో అందరిని సమానంగా సృష్టించలేదు. మానవుడిని సృష్టించిడమే తప్ప ఆస్తీ పాస్తులతో ఆయనకు సంబంధం లేదు. మానవ వనరులను మనం సృష్టించుకోవాలి అవి సమానంగా అందేలా చూడాలి. నిస్వార్థంగా నిష్పక్షపాతంగా సమాజానికి సేవ చేయడం ఆ దేవుడిచ్చిన వరమని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్నారు. అతనికి ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదు. అలాగని రాజకీయ పదవులకు దూరంగా లేరు. జాతీయ పార్టీలు ప్రాంతీయ పార్టీలు కలసి ప్రచారం చేసినా తలకొండపల్లి జడ్పీటీసీగా సునాయాసంగా గెలిచారు. ఒక్క జెడ్పీటీసీగానే కాదు సర్పంచ్ మొదలుకొని సింగిల్ విండో చైర్మన్ దాకా ఒంటి చేత్తో విజయాన్ని ఒడ్డుకు చేకూర్చారు.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజాసేవకు అనుకున్నాడు. తను సంపాదించిన దాంట్లో కొంతమేర ఖర్చు పెట్టి ముఖ్యంగా విద్య వైద్యం ఆవాసం కోసం ఆయన నిధులను ఖర్చు చేస్తున్నాడు. ప్రభుత్వ పథకాలకు దీటుగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలందిస్తోంది. ఇటీవల ఎస్ఐ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఉచిత శిక్షణ ఇప్పించారు. సొంత ఖర్చులతో ఫ్యాకల్టీ ఏర్పాటు చేసి భోజన వసతులు కల్పించి కోచింగ్ మెటీరియల్ ఇచ్చి పోటీ పరీక్షలకు సంసిద్ధులను చేశారు. అనేక పాఠశాలలో ఇప్పటికే తాగునీరు బెంచీలు ఫర్నిచర్ ఇచ్చి మెరుగైన విద్యకు సహకరించారు. వైద్యపరంగా చిన్నచిన్న రుగ్మతలకు ఆస్పత్రులకు వెళ్లి వేలకు వేలు ఖర్చు చేయడానికి భరించలేక తానే స్వయంగా ఉచిత హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రాథమిక చికిత్సలు నిర్వహిస్తున్నారు. దగ్గు జ్వరం మలేరియా టిబి షుగర్ వంటివి నిర్ధారణ చేసి వాటికి సరిపడే మందులను అక్కడే ఇస్తున్నారు. ఆపరేషన్లు చేయాల్సి వస్తే పై ఆసుపత్రికి సిఫారసు చేస్తున్నారు. ఇప్పటికీ అనేక ఇండ్లను నిర్మాణం చేసి పేదలకు పంపిణీ చేస్తున్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు తను చేస్తున్న సేవలు ప్రభుత్వ పథకాలకు దీటుగా ఉన్నాయని ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం

మరింత విస్తృతంగా ప్రజాసేవ చేయడానికి రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. పార్టీ ఏదైనా రంగంలో ఉండడానికి ఆయన ముగ్గు చూపుతున్నారు. ఇప్పటికే ఆయనను పలు పార్టీలు ఎన్నికల్లో నిలబడాలని కోరుతున్నారు. అయితే ప్రజాపిష్టమేరకే పోటీ చేస్తాను తప్ప తాను స్వతంత్ర నిర్ణయాలు తీసుకొని చేప్పారు. కాంగ్రెస్,బీజేపీ పార్టీల నుంచి నాయకులు ఆహ్వానిస్తున్నారు. చివరికి జాతీయ పార్టీ అయిన ఫార్వర్డ్ బ్లాక్ నుంచి సింహం గుర్తు మీద పోటీ చేయడానికి సిద్ధమేనని ఆయన పథక రచన చేస్తున్నారు. ఉప్పల వెంకటేష్ పోటీలో ఉంటే జాతీయ పార్టీలు సైతం తలకిందులు అయ్యే అవకాశాలున్నాయి.ఆయనకు తలకొండ పల్లి పెళ్లితోపాటు ఆమనగల్ , వెల్దండ, కల్వకుర్తి మండలాల పరిధిలో ఉప్పల సైన్యం ఉంది. వచ్చే ఎన్నికలను ఆయన ప్రజాసేవ ఎజెండాగా పరిగణిస్తున్నారు. నిత్యం ప్రజా సేవకు పరితపించె నాయకులను ఎన్నికల్లో గెలిపిస్తే ఐదు సంవత్సరాలు అభివృద్ధికి డోకా ఉండదు. అందుకే ఈ ప్రాంతంలో విశేష పథకాలను ప్రజలకు అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా ఉన్న ఆయనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.



నవతెలంగాణ
విలేకరులు - కావలెను
కావాల్సిన మండల కేంద్రాలు
పరీక్షా తేది : 10-04-2023 సోమవారం సమయం : ఉదయం 10గంటలకు
నవతెలంగాణ
డివిజన్ ఇంచార్జీలు ; 1.గద్వాల 2. నారాయణపేట
సర్క్యులేషన్ &రికవరీ ఎగ్జిక్యూటివ్‌లు : 1. మహబూబ్‌నగర్ - నారాయణపేట 2. నాగర్‌కర్నూల్ - కల్వకుర్తి
ఇంటర్వ్యూతేది ; 10-04-2023 సోమవారం
సమయం ; ఉదయం 10గంటలకు
ఇంటర్వ్యూస్థలం ; నవతెలంగాణ రీజియన్ కార్యాలయం, జగ్జీవన్‌రామ్‌నగర్, ఆర్టీసీ బస్టాండ్ పక్కన. మహబూబ్‌నగర్
సంప్రదించాల్సిన నెంబర్లు : 9490099330, 9490099324, 9553937529



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా శనివారం మున్సిపాలిటీవారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెను మాట్లాడుతూ వేసవికాలం దృశ్య ప్రజలకు దాహం తీర్చేందుకు ఇట్టి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ రమేష్ ,ఆత్మకూరు సిఐ కె.ఎస్ రత్నం, కౌన్సిలర్లు చేన్నయ్య, పోశన్న ,రామకృష్ణ, ఏ.ఎస్ఐ టీచ్ పల్లి ,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు కిషోర్, రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చిరుధాన్యాలు,పౌష్టికాహారంగా కలిగే ప్రయోజనాలను వివరించారు. చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకుంటే రక్తహీనత రాకుండా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హసీనా బేగం, పట్టణంలోని అంగన్వాడీ టీచర్లు ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, కమిషనర్ రమేష్ ,వెలుగు ప్రాజెక్టు అధికారి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

హిందుత్వ ఎజెండాలో మనువాదం అమలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ- వనపర్తి

హిందుత్వ ఏజెండాలో మనం ఆదాన్ని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుల సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 95 శాతం ప్రజలకు మేలు చేయకుండా ఐదు శాతం ఉన్న సంపన్నులకు దేశ సంపదను అప్పనంగా దోచిపెడుతుందన్నారు. కొద్ది మంది చేతుల్లో మాత్రమే దేశ సంపదంత పొగవుతుందని. అన్నారు దేశ సంపద పెరగాలంటే సంక్షేమం ప్రజలందరికీ అందాలని సంపద పెరగాలని ఆయన సూచించారు భారతదేశంలో 50శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 30 కోట్ల మంది నిరుపేదలుగా మారారని తెలిపారు. గ్యాస్ డీజిల్ పెట్రోలు ఆయిల్ పప్పు దినుసులు నిత్యవసరాలు అయినా వస్తువులన్నింటిపై జిఎస్టి విధిస్తూ విపరీతమైన ధరలు పెంచారని విమర్శించారు. కానీ సామాన్యులకు ఆదాయం పెంచే ఉపాధి అవకాశాలను కల్పించే మార్గాలు చూపలేదన్నారు. దేశ బడ్జెటును పెట్టుబడు దారులకు అనుకూలంగా రూపొందించారన్నారు. 45 లక్షల కోట్ల బడ్జెటును పెడితే ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్లు అవసరమైతే 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. కానీ 14 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చింది అన్నారు దేశంలో 12,000 మంది రైతులు సంవత్సరానికి ఆత్మహత్యలు చేసుకుంటే రైతు సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. చట్టాలను అమలు పరచడంలో ప్రభుత్వం విఫలమైతే పోరాటాలు చేసే కార్మికుల పైన నిర్బంధాలు విధించేందుకు వారిని అణచివేసేందుకు ప్రభుత్వం ఉన్న చట్టాలను మార్చి. నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చింది అన్నారు దీనివల్ల భవిష్యత్తులో కార్మికులకు ఉపాధి కోసం పోరాటాలు చేసే హక్కును ప్రభుత్వ హరించి ందన్నారు. సామాజిక అంతరాలను పెంచుతూ ప్రభుత్వం కులాల విభజనతో ఐక్యతను దెబ్బతీ స్తుందన్నారు. దేశంలో బీసీల అభివృద్ధికి జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించకుండా కేవలం రెండు లక్షల కోట్ల మాత్రమే కేటాయించిందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు ఒక లక్ష 19 వేల కోట్లు కేటాయించాల్సిన ఉండగా ఆ మేరకు నిధులు కేటాయించలేదన్నారు. ప్రచార కమిటీ సిఫార్సులను అమలు చేయలేదన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు కాలేదన్నారు. దేశంలో ఉద్యమాల అణచివేత కోసం మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తుందన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఒకే భాష ఒకే పార్టీ ఒకటే చట్టం ఉండాలని నినాదంతో ముందుకు సాగుతున్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుం దన్నారు. రాజ్యాంగానికి భిన్నంగా వ్యవస్థలను చిన్న భిన్నం చేస్తుందన్నారు. హిందుత్వం ఏజెండా నే అజెండాగాని అమలు చేసే ప్రయత్నాలు ముమ్మరంగా ఉన్నాయన్నారు. రాజ్యాంగం కోసం పాటుపడాల్సిన వ్యవస్థను రాసిన రాజ్యాగం అంటూ అశాస్త్రీయమంటూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయ వస్తుందన్నారు విద్యారంగాన్ని. విద్యారంగాన్ని ఇప్పటికే భ్రష్టు పట్టించిందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు ఇప్పటికే రైల్వే ఎయిర్లైన్స్ ఎల్ఐసి స్టీల్‌ప్లాంట్‌లో ప్రైవేటీకరణ చేసిందన్నారు.కేంద్రం మంత్రివర్గం బీజేపీ ప్రభుత్వం చేయని ప్రయత్నాలు లేవన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు ఈడి సీబీఐ సంస్థలను సంస్థలను పూరి కొలుపుతూ. రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పాలను చూస్తుందన్నారు. దేశంలో బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేసే శక్తులను పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని బిజెపి ఓటమిని లక్ష్యంగా సిపిఎం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, జిల్లా నాయకులు ఎం. రాజు, దేవేందర్, వేణుగోపాల్, బాల్యానాయక్,రమేష్, ఎస్‌రాజు,లక్ష్మి పాల్గొన్నారు.

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ సిబ్బందితో పట్టణ ప్రజల సహాయ సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ అన్నారు. స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమం మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా అవగాహనా సదస్సు కార్యక్రమంలో భాగంగా శనివారం వనపర్తి లో మున్సిపాలిటీ ఏర్పాటుచేసిన ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ నిర్మూలించాలని బట్ట సంచులు వాడాలని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఎస్డిఎఫ్ నిధుల నుండి రూ. 52 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం సర్వే నంబర్ 200 లో 40 ఎకరాలలో ప్లాటింగ్ లో ప్లాట్లు చూసి అక్కడ నిర్మించే మెడికల్ కాలేజీ బాలురు బాలికల హాస్టల్ నిర్మాణాలను పరిశీలించారు. పనులు సత్వరం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ రామారావును ఆదేశించారు. అలాగే మెడికల్ కళాశాల విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కళాశాల సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారికి తెలిపారు. మెడికల్ కాలేజీ లో పాతోలజీ హెమోటలజీ, స్కిల్ ల్యాబ్ ను తనిఖీ చేసినారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తాసిల్దార్ రాజేంద్ర గౌడ్ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మునిసిపల్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,కమిషనర్ విక్రమ్ సింహరెడ్డి కౌన్సిలర్లు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్, సునందిని ఆర్అండ్‌బి ఈఈ దేశీయ నాయక్ దానయ్య, వార్డు కౌన్సిలర్ బాషా నాయక్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయకపోతే ఉద్యమం తప్పదు

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్



నవ తెలంగాణ- పాన్‌గల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయకపోతే ఉద్యమం తప్పదని - సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ అన్నారు. శనివారం తెల్ల రాళ్లపల్లి తండాలో సీపీఐ(ఎం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామన్నారు 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు ప్రతి గిరిజన తండాలో ఆశ్రమ పాఠశాలలో నిర్మిస్తామన్నారు సొంతం స్థలంలో ఇల్లు నిర్మిస్తామన్నారు తండాలో మౌలిక వసతులు కల్పిస్తా మన్నారు తండాలో ఏర్పడిన గ్రామపంచాయతీని రెవిన్యూ గ్రామ పంచాయతీ గా మారుస్తామన్నారు నేటికీ ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదు రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కార్పొరేషన్ రుణాలు వనపర్తి జిల్లాలో 371 యూనిట్ మంజూరు చేశారు మంజూరు చేసి సంవత్సరం గడిచిన నేటికీ ఎంపికైన లబ్ధిదారులకు రుణ సౌకర్యాలు అందలేదన్నారు. ఈ సమస్యల సాధన కోసం గిరిజనులు ఐక్యతపరిచి 10 12 తేదీల్లో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేపడుతున్నట్లు వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతమ్మ గిరిజన సంఘం జిల్లా నాయకులు బాబు నాయక్ బాలు నాయక్ రాజు నాయక్ సోమ్లా నాయక్ జిల్లా నాయకురాలు చిట్టెమ్మ తదితరులు ,పాల్గొన్నారు

పాలెంలో సర్వే

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మండలం పాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటి, రెండవ తరగతిలో విద్యార్థులకు ఫైలేరియా వ్యాధి వ్యాప్తిపైన ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి శంకర్, డబ్ల్యూహెచ్ఓ రీజినల్ కోఆర్డినేటర్ సందర్శించి రక్తనమూనాలను పరిశీలించారు. మొత్తం ప్రాథమిక పాఠశాలలోని ఒకటి రెండవ తరగతిలో విద్యార్థులు మొత్తం 15 మందికి రక్త నమూనాలను సేకరించి పరిశీలించగా మొత్తం 15 మందికి కూడా ఫైలేరియా వ్యాధి వ్యాప్తి సోకలేదని నిర్ధారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫైలేరియా వ్యాధి ఆడ క్యూలెక్స్ దోమ కాటు ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి సంక్రమించడం జరుగుతుందని ఈ రక్త నమూనాల సేకరణ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పరిశీలించాలని తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ భవాని, జిల్లా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ జీ, విక్రమ్ రెడ్డి, కోఆర్డినేటర్ ఆరోగ్య విస్తరణ అధికారి రవీంద్ర గౌడ్, ఆరోగ్య సహాయకుడు సురేష్ గౌడ్ ,శ్రీనివాస్, తిరుపతమ్మ, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నవ తెలంగాణ- వీపనగండ్ల



క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని వీపనగండ్ల ఎస్సై రామన్ గౌడ్ అన్నారు మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శనివారం ఎస్సై రామన్ గౌడ్ తో పాటు ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి సర్పంచ్ నరసింహారెడ్డి బీఆర్ఎస్‌పార్టీ మండల నాయకులు మల్లయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో తుంకుంట సింగిల్ విండో డైరెక్టర్ సూర్యనారాయణ బిఆర్ఎస్ మండల నాయకులు ఎత్తం బాలస్వామి బి ఆర్ఎస్ యువ నాయకులు శివ యాదవ్ తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర కార్యదర్శి మీసాల రాము' యువకులు శేఖర్ యాదవ్, హరీష్ బాబు ,తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ మంజూరు చేయాలి

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నందు తొమ్మిదవ వార్డుకు చెందిన మాలన్‌బికి నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి ఎన్ కే రమేష్, వార్డ్ కౌన్సిలర్ రామకృష్ణ బీఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల పంపిణీ..,.

నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ దగ్గర కొత్తగా మంజూరైన వృద్ధాప్య, వితంతు, పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజ రాఘవేందర్, ఉపసర్పంచ్ నరసింహ పంచాయతీ కార్యదర్శి మన్యం, ఎంపీటీసీ అలివేలు బిసన్న, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటన్న ,బీఆర్ఎస్ సెక్రటరీ సామేలు ,వార్డ్ మెంబర్ భాస్కర్ ,మాజీ సర్పంచ్ కీర్తిశేషులు మురళీధర్ రావు తనయుడు లక్ష్మణరావు ,వార్డ్ మెంబర్ భాస్కర్, పింఛను దారులు తదితరులు పాల్గొన్నారు.

ఫైల్లేరియా నివారణ కార్యక్రమం

నవ తెలంగాణ- ఆత్మకూరు

జాతీయ ఫైల్లేరియా వ్యాధి తీవ్రతను గుర్తించేందుకు ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వేలో భాగంగా శనివారం పట్టణం లోని ఎంవీ రామన్ హైస్కూల్ నందు ఒకటి ,రెండు తరగతి విద్యార్థులకు రక్త పరిక్షలు చేసి రక్త నమూనాలు సేకరించామని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శరత్ తెలిపారు. ఈ సర్వే వలన సమాజంలో ఫై లేరియా వ్యాధి ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవడానికి వీలుటుందన్నారు.కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఏ సురేందర్ గౌడ్, ఆరోగ్య సిబ్బంది అనిత, కొండయ్య ,ల్యాబ్ టెక్నీషియన్ రాములు,ఎం.వి రామన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, పాఠశాల చైర్మన్ శ్రీధర్ గౌడ్ ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

నవతెలంగాణ- ఆత్మకూరు



రంజాన్ పండుగ సందర్భంగా మస్తదే సయ్యదియా (చిన్న మసీదు)లో ముస్లిం సోదరులకు శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు అమ్మ హాస్పిటల్ డాక్టర్ అనిల్ కుమార్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అనిల్ కుమార్‌ని సమాజసేవకు కృషి చేసినందుకు అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు కమరుద్దీన్, మహమూద్, జబ్బార్,అబ్దుల్ ఖాలిక్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ రాజాపూర్

రాజపూర్ మండలంలోని కొరతండ గ్రామపంచాయతీలో రంగుండ్ల సేవా సాధు శ్రీ రాంజీ బావోజీ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. తండా నుంచి గుడివాడకు కిషన్ నాయక్ మరియు సర్పంచ్ తనయుడు రవి నాయక్ ఊరేగింపుగా బయలుదేరారు. అనంతరం మహాబోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎంపీటీసీ బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి, జెడ్పీటీసీ మోహన్ నాయక్, సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు హాజరయ్యారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషిచేయాలి

నవతెలంగాణ - నర్వ

మహనీయుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఉపాధ్యాయులు మల్లేష్,అశోక్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయులు జయంతులు,వర్ధంతులకు బదులు వారి వారసత్వాన్ని ఆలోచనలను ముందుకు తీసుకెళ్లినప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ప్రాథమిక పాఠశాల,నర్వ ప్రధానోపాధ్యాయులు మల్లేష్ పేర్కొన్నారు. ఎందరో మనుషులు పుడుతుంటారు,చనిపోతుంటారు. కానీ కొందరు మాత్రమే మన మనసు మీద చెరగని ముద్ర వేస్తారు. అటువంటి గొప్ప మహనీయులలో సావిత్రిభాయి పూలే, జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారు. అంత గొప్ప మహనీయులు, పుణ్యదంపతుల విగ్రహాలను రాయికోడ్ గ్రామంలో ఏర్పాటు చేసుకున్నారు. ప్రతినిత్యం స్మరించు కుంటూ,వారి ఉద్యమ రథాన్ని ముందుకు నడిపేందుకు, సమాజాన్ని చైతన్యం చేసేందుకు,నిరంతరం ప్రేరణ పొందుటకు తమవంతు సహకారంగా ప్రాథమిక పాఠశాల, నర్వ ప్రధానోపాధ్యాయులు మల్లేష్, ఉపాధ్యా యులు కందుకూరి అశోక్ ఇద్దరూ రూ. 20వేలు విరాళంగా అందించారు. మహనీయుల ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ ముందుకు నడవాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో సావిత్రిభాయి, జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ఎం.శంకర్, ఎం.గోపాల్,కందుకూరి శ్రీనివాసులు, పి.రవికుమార్,జీ అంజి, యు.రవికుమార్, రామకృష్ణ, పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ పై శ్రద్ధ తీసుకోవాలి

- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ- వనపర్తి

రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం అమలుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారితో కలిసి హైదరాబాద్ నుండి రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పశు సంవర్ధక శాఖ అధికారులతో సమీక్షించారు. మొదటి విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా దాదాపు 50 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ,తక్కిన లబ్ధిదారులకు రెండవ విడత గొర్రెల పంపిణీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. 2017 లో జారీచేసిన జీవో నంబర్ 52 ప్రకారం మరికొన్ని నిబంధనలను జోడిస్తూ రెండవ విడత అమలు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. లబ్ధిదారులు గొర్రెలను తీసుకునేందుకు ఇది వరకే రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి గొర్రెలు దొరికే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని ,అక్కడినుండి గొర్రెలను తీసుకువచ్చేందుకు ట్రాన్స్‌పోర్ట్, జీపిఎస్ సిస్టం ద్వారా చేయడం జరుగుతుందని, కలెక్టర్లు ముఖ్యంగా ట్రాన్స్‌పోర్ట్, ట్యాగింగ్ ,జీపిఎస్ సిస్టంపై దృష్టి సారించాలని అన్నారు. 2017 లో సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, సుమారు 7 లక్షల 31 వేల మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, ఇందులో 50 శాతం లబ్ధిదారులకు ఇవ్వగా ఇప్పుడు మిగిలిపోయిన వారిలో మరొకసారి జాబితాను చూసుకుని ఎవరైనా చనిపోయినట్లయితే వారి స్థానంలో వారి నామినీకి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు.పశు సంవర్ధక శాఖ ద్వారా ఓరియంటేషన్ ప్రోగ్రాం తో పాటు, ఇతర అన్ని రకాల సహకారాలను అందించడం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. గొర్రెల లబ్ధిదారులకు గొర్రెలు అందించే క్రమంలో అక్కడి వాతావరణ పరిస్థితులు ఇన్సూరెన్స్ పైన దృష్టి పెట్టాలని, గొర్రెల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తగా నిర్వహించాలని, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ నిర్వహించాలని ఆయన కోరారు. ట్రాన్స్‌పోర్ట్ టెండర్ల నిర్వహణ తోపాటు, జిల్లా స్థాయిలో బృందాల ఏర్పాటు, జియో ట్యాగింగ్ వంటి వాటిపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అదేవిధంగా గొర్రెల పంపిణీ పథకం పై ప్రతిరోజు సమయం కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, పట్టణ ప్రాంతాలలో గృహ లబ్ధి దారుల వివరాల అప్లోడింగ్, 58, 59, 76 ,118 జీవో తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్లు కంటి వెలుగు వైద్య శిబిరాలను సందర్శించాలన్నారు. క్వాలిటీ కంట్రోల్ బృందాలు తప్పనిసరిగా కంటి వెలుగు శిబిరాలు తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. 47 రోజుల్లో 97 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.వంద రోజులలో రెండు కోట్ల మార్కు దాటుతామని, ఇందుకుగాను ఆమె జిల్లా కలెక్టర్లను,వైద్య ఆరోగ్య శాఖ అధికారులను అభినందించారు. కంటి వెలుగు వైద్య బృందాల చెల్లింపులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 58, 59 కింద దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించడం జరిగిందని, ఏప్రిల్ 30 వరకు దరఖాస్తులను స్వీకరించేందుకు తుది గడువుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రాంత గృహ లబ్ధిదారుల అప్లోడింగ్ లో భాగంగా ఏప్రిల్ 15 నాటికి లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు పూర్తి చేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆర్‌డిఓ పద్మావతి, సంబంధిత జిల్లా అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



సీసీ రోడ్డు భూమిపూజ



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో 4లక్షలు ఎంఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్ కు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతితులుగా ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మిషేక్ లు హాజరయ్యారు. ముందుగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదం రాణి పరమేష్, ఏఈ షబ్బీర్, గ్రామ సెక్రెటరీ నాగరాజు, గ్రామ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ నాగమ్మ ,వార్డు మెంబర్లు దూత మన్నెంకొండ ,బాబు, వెంకట్రాములుయాదవ్ సురేష్ యాదవ్, నరుకుల రవి, వాకిటిపరిసరాములు , గ్రామ నాయకులు కృష్ణకుమార్ అడ్వకేట్, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కావలి రమేష్, మధ్యల వెంకటయ్య, నరుకుల పరుశరాములు, నరుకుల బంది ,రాజా వర్ధన్ రెడ్డి, మంద చింటూ, మంద కురుమూర్తి మేస్త్రి, బోయ ఆనంద్, బోయ శ్రీనివాసులు ,మద్దిలేటి, వాకిటి కురుమయ్య, బంగ్లా శీను, శేఖర్ రెడ్డి, జమ్ములన్న, కురటి శీను, మద్దెల బాలన్న, కురటి పద్మమ్మ, బాలేశ్వరమ్మ, లక్ష్మి ,భారతమ్మ, రాములమ్మ ,దేవమ్మ ,గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

చిన్నారులకు బహుమతులందజేత

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో ఆరోగ్యవంతంగా పెరిగిన పలువురు పసిపిల్లలకు శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రోత్సాహక బహుమతులను ఎంపీడీవో కథలప్ప సర్పంచ్ నరసింహారెడ్డి సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ అందజేశారు. వయసుకు తగ్గ బరువులు ఎత్తులు ఉండే ప్రాథమిక విద్య పట్ల శ్రద్ధ వహించి ఆటపాటల్లో ముందుంజలో ఉండే వ్యాధి నిరోధక టీకాలను చేయించుకున్న పసిపిల్లలను ఆరోగ్యమైన బాల బాలికలుగా గుర్తించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అంగన్వాడీ టీచర్లు బహుమతులు అందజేయడం శుభపరిణామని వారు కొనియాడారు.

అనంతరం ఎంపీడీవోతో కలిసి సూపర్వైజర్ పంచాయతీ కార్యదర్శులతో చిరుధాన్యాల ఆవశ్యకతపై వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడారు. అదేవిధంగా సంపత్ రావు పల్లి లో కల్వరాలలో అంగన్వాడి సెంటర్లలో చిరుధాన్యాలపై గ్రామ సర్పంచులు రఘునాథ్ రెడ్డి రామేశ్వరం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ బద్రీనాథ్ నాయక్,అంగన్వాడీ కార్యకర్తలు సుగుణ, బాయ్, సువర్ణ, కమల అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

నిర్లక్ష్యంగా వాహనాలను నడపొద్దు : ఎఎస్పీ

నవ తెలంగాణ- కొత్తకోట

నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తే ఆ కుటుంబంలో తీరని వేదన మిగలడంతో పాటు కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఎఎస్పీ షాకిర్ హుస్సేన్ అన్నారు. శనివారం కొత్తకోట మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఈఎమ్ఆర్ఐ ఆధ్వర్యంలో యాక్సిడెంట్ జరిగినప్పుడు మనం చేయాల్సిన సపోర్ట్ ప్రథమ చికిత్సపై వాహనాల డ్రైవర్లకు,టౌన్ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎఎస్పీ షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వీటిని నియంత్రించేదుకుఎప్పటికప్పుడు జిల్లాలోని ప్రమాదకరమైన రహదారులను, డేంజర్ స్పాట్లను, గుర్తించడంతో పాటు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకునే రహదారుల్లో నివారణ కోసం రక్షణ చర్యలు ఏర్పాటు చేసామని ఆయన అన్నారు.ప్రమాదాలకు గురైన వెంటనే గాయపడ్డ వారికి మానసిక ధైర్యం కల్పించడంకోసం మనం సపోర్ట్ గా వుంటూ ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్ కు సమాచారం అందించాలని అన్నారు. రోడ్డు సేఫ్టీ వింగ్ డిఎస్పీ చంద్రబాను మాట్లాడుతూ యాక్సిడెంట్ జరిగిన సమయంలో సదరు వ్యక్తికి మనం ఇచ్చే ధైర్యం ముఖ్యమని అలాకాకుండా చాలామంది యాక్సిడెంట్ జరిగిన వారికి ప్రథమ చికిత్స అందించకుండా పోటోలు తీసుకోవడం చాలా బధాకరమైన విషయం అన్నారు. తరువాత కార్యక్రమంలో ఈఎమ్ఆర్ఐ హెల్త్ సర్వీస్ నుండి వచ్చిన డాక్టర్ సతీష్ యాక్సిండెట్ జరిగిన సమయంలో ఎలాంటి చికిత్స అందించి క్షతగాత్రులను కాపాడాలో తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ ఆనంద్ రెడ్డి, కొత్తకోట సిఐ శ్రీనివాస్ రెడ్డి,కొత్తకోట ఎస్సై నాగ శేఖర్ రెడ్డి,పెద్దమందడి ఎస్సై హరిప్రసాద్ కొత్తకోట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



IN THE HON'BLE COURT OF THE XI ADDL. CHIEF JUDGE CUM-MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CITY CIVIL COURTS, AT: HYDERABAD
M.V.O.P.NO.1723 OF 2022

Between:
Smt. M. @K.Shivarani & 3 others ...Petitioners
To
Bharath Kumar T &2 others ....Respondents
AND
To,
R-2
Tologi Bhikshapathi S/o. Mallachary, Age: Major, Occ: Owner of vehicle car (Maruthi Swift)Bearing No. TS 06 FB 0297, R/o. H.No. 1-6-41/A2,Palsabgutta, Mahbubnagar, Mahbubnagar Dist., Telangana State - 509 001.

NOTICE

Take Notice that the above claimants filed above OP for compensation against you. The case is posted to 24-04-2023 for your appearance. Hence appear before the above said Court on 24-04-2023 at 10.30 am or else the matter will be decided as per Law

(BY ORDER OF THE COURT)
C.S. Choudary, M.A., B.L..
Advocate
H.No.13-6-439/1/A/29,
Hyderabad 500 Balaji Nagar,
Gudimalkapur,Hyd-500006-TS

ప్రైవేట్ పాఠశాలల అభినందన సభ

కందనూలు: పట్టణంలో హిమాలయ బంక్వెట్‌హాల్లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం తరపున నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రెసిడెంట్ యాదగిరి శేఖర్‌రావు జనరల్ సెక్రెటరీ మధుసూదన్ ముఖ్య అతి థులుగా పాల్గొన్నారు. ప్రైవేటు పాఠ శాలలను బలోపేతం చేస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన గుణాత్మక విద్యను అందించాలని యాదగిరి శేఖర్‌రావు తెలిపారు. జిల్లాలోని 150కిపైగా ప్రైవేట్ పాఠశాలలు సభ్యత్వం తీసుకున్న సందర్భంగా వారికి సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం చేశారు. జిల్లా ప్రెసిడెంట్ పొకల మహేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ వల్లభనేని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కో-శాధికారి ఎండీ నయీం, వెంకటేశ్వరరావు, నరేష్, ఎండీ సులేమాన్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

మండల పరిధిలోని లక్ష్మీపూర్‌లో శనివారం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాటలు బోధించారు. విద్యార్థులు కలెక్టర్‌గా శివారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారిగా మురళి, ప్రధానో పాధ్యాయులుగా లక్ష్మీదేవి, ఉపాధ్యాయులుగా ప్రవళిక, హరిణి, లిఖిత, నందీశ్వర్, శివాని, ఐశ్వర్య, అశ్విని, పీఈటీగా పూజ, వంటమ నిషిగా మల్లీశ్వరి విధులు సక్రమంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ హెచ్ఎస్ కొల్లంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సల్మాన్ రాజు, సర్పంచ్ రాంమోహన్, ఎంపీటీసీ బలమని, మాజీ సర్పంచ్ బాలరాజు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ జయప్రకాష్, ఉపాధ్యాయ బృందం వై. జనార్ధన్‌రెడ్డి, శ్రీని వాస్, సంధ్యారాణి, రేఖ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు: ఎస్పీ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



ఏప్రిల్ 3వ తేదీ నుండి జరిగే పదోతరగతి పరీక్షలకు పొగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లాలో 38 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయాలని ఎ స్పీ తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9గం టల వరకు పరీక్ష కేంద్రాల వరకు విద్యార్థులు చేరుకోవాలని సూచించారు. ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు పరీక్షలు రాసి విజయం సాధించాలని అన్నారు.

పాఠశాలకు రూ. 4వేలు ఆర్థికసాయం



పెంట్లవల్లి : మండల పరిధిలోని కొండూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గతకొన్ని సంవత్సరాల నుంచి నవోదయ గురుకుల సీట్లు సాధించిడంతో భవిష్యత్‌లో మరిన్ని నవోదయ గురుకుల సీట్లురావాలని పేదవిద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని, ఉద్దేశంతో జిల్లా యూటీఫ్ సీనియర్ నాయకుడు రంగినేని మహేంద్రనాథ్, పాఠశాల అభివృద్ధిలో భాగంగా రూ. 4వేలు పాఠశాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసినందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని వారు సూచించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రమేష్‌నాయక్, కొండూరు గ్రామ సర్పంచ్ నల బోతుల గోపాల్, ఉపాధ్యాయులు యాదగిరి, శివ, వరలక్ష్మి గ్రామ పెద్దలు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

కందనూలు: జిల్లాలో నేటితో ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు సమస్యలు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయించిన కలెక్టర్‌ను శనివారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణ కలిసి పుష్పగుచ్ఛ అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఏకాదశి పారాయణ మహోత్సవం

అచ్చంపేట రూరల్: పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో సాయినగర్‌లోని పెద్ది రమ్య మురళి వాళ్ల ఇంట్లో విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏకాదశి పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల పరమేశ్వర్, ఇల్లెందుల పరమేశ్వర్, దాచేపల్లి శ్రీనివాసులు, దాచేపల్లి సురేష్, అల్లంపల్లి సత్యనారాయణ, శివ, బాలరాజు, అర్థం వినోద్, ఓరుగంటి సాయిప్రసాద్, తిరుపతయ్య, సంధ్యారాణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మండలంలోని నడింపల్లి గ్రామపంచాయతీ మూడు విభాగాల్లో ఉత్తమ పంచాయతీగా కార్యదర్శి నిరంజను ఎంపిక కావడంతో గ్రామ యువకులు శనివారం ఆయనకు సన్మానించి మొక్కను అందించి అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ.. నడింపల్లి గ్రామ అభివృద్ధికోసం ప్రజలంతా సహకరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తమవంతుగా సహకరించాలని కోరారు.

పదోతరగతి విద్యార్థుల, తల్లిదండ్రుల సమావేశం

ధరూర్ : జిల్లాలోని ఏప్రిల్ 3నుంచి 11వరకు పదోతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం ఉన్నందున నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేవులపల్లిలో చిట్ట చివరి పదోతరగతి తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు నరేష్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఎస్ఎంసీ చైర్మన్ రమేశ్ సమక్షంలో ఏర్పాటు చేశారు. పదోతరగతి నూరుశాతం ఉత్తీర్ణత సాధించుటకు గాను పాఠశాలలో అమలుపరచిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక వివరాలను తెలియజేశారు. ఈ సమావేశంలో పరీక్షల కాలమునందు విద్యార్థులు పాటించాల్సిన అంశాలు, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడం, ఆహార నియమాలను పాటించడం తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జయమ్మ, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విష్ణు, తిమ్మారెడ్డి, మల్లప్ప, అరవింద్, రజనీ కాంత్, గజేంద్ర, గోపీనాథ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పనుల పరిశీలన

గట్టు : మండల పరిధిలోని చాగదోనలోని పాఠశాల పనులను ఎంపీపీ విజయ్‌కుమార్ పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. నాణ్యతతో శ్రద్ధతోని పనులను చేయాలని అక్కడున్నవారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చిన్నోని పల్లె సర్పంచ్ ఉమాదేవి దేవేందర్, శ్రీనివాసులు, కార్తీక్ గౌడ్, జె పరమేష్, ప్రధానోపాధ్యాయులు, రుక్మతుల్లా, మల్లయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అయ్యా స్వామి,జహీర్, జైరామ్, నాగేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

జెర్సీని విడుదల చేసిన సర్పంచుల సంఘం అధ్యక్షుడు

గట్టు: మండల పరిధిలోని శ్రీ దిగంబర స్వామి జాతర సందర్భంగా బల్గేరలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ టీం లకు జెర్సీలను విడుదలచేసిన మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌ను సమన్వయంతో ఆడి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప, రమేష్, బాస్‌నాయుడు, హోటల్ రాజు, బాసుగోపాల్, గట్టు సాయి, రామకృష్ణ, తిమప్ప, రాజా గోపాల్, సద్దాం పాల్గొన్నారు.

సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

ధరూర్ : సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినందున ప్రజలు ఎవరూ అర్జీలను కలెక్టర్ కార్యాలయానికి తీసుకు రావద్దన్ని కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రజలకు శనివారం ఒకప్రటనలో పేర్కొన్నారు.

ఎస్ఎస్‌సీ సెంటర్‌ను పరిశీలించిన తాసిల్దార్

గట్టు : మండల పరిధిలోని మాచర్లలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఈనెల మూడవ తేదీ నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, శని వారం తాసిల్దార్ మమ్మద్, ఎంఈవో కొండారెడ్డి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి సమస్య లేకుండా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి తెలియజేశారు. ఆయనతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండ్ల

మల్దకల్: అన్నదానం మహాదానమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెం కటేశ్వర స్వామి ఆలయంలో తాటికుంట గ్రామానికి చెందిన పల్లా తిమ్మయ్య శెట్టి అన్నదానం ప్రతి శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుండగా శనివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దేవాలయం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో అర్చనలు చేయించారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయం కింద మంజూరైన చెక్కుల ను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ప్రహల్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి, సర్పంచ్ యాకోబు ఎంపీపీ రాజారెడ్డి వేంకటన్న నరేందర్ నాయకిమధు అజయ్ పరుష రాముడు నర్సింహులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందించాలి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కందనూలు



అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించి రక్తహీనత లోపాన్ని అధిగమించాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం పోషణపక్షంలో భాగంగా నాగర్‌కర్నూల్ పట్టణంలోని సాయిగార్డెన్‌లో అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, సీడీపీవోలకు నిర్వహించిన మెడిటేషన్ శిక్షణ తరగతులను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కార్యకర్తలు శ్యామ్ మామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, 4వేలకు పైగా ఉన్న పిల్లలను 172మందికి తగ్గించి రాష్ట్రస్థాయిలోనే జిల్లాను ముందంజలో ఉంచినందుకు కలెక్టర్ అంగన్వాడీ కార్యకర్తలను అభినందించారు. అదేవిధంగా జిల్లాలో మహిళలు, గర్భిణులు, కిశోర బాలికల్లో ఉన్న రక్తహీనత శాతాన్ని తగ్గించేందుకు అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు కృషిచేయాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అం దించాలని, పిల్లల్లో వయసుకు తగ్గ బరువు ఎత్తు సమస్యలను అధిగమించేలా కృషిచేయాలని సూచించారు. అంగన్వాడీల్లో ప్రీస్కూల్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధునాతన పద్ధతుల్లో ప్రీస్కూల్ నిర్వహణకు అంగన్వాడీ టీచర్లకు శిక్షణతరగతులు నిర్వహించి మెరుగైన పద్ధతులను నిర్వహించేలా శిక్షణ తరగతులను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీల్లో నిర్వహించే కార్యక్రమాలపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తపరిచారు. తీసుకు నేలా గర్భి ణులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం హాజరైన జెడ్పీచైర్ పర్సన్ శాంతకుమారి కార్యకర్తలు, గర్భిణులు మహిళలు చిన్నారుల ఆరోగ్య సమస్యలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ కృషి చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను ఆమె అభినందించారు.

చిరుధాన్యాలతో చిన్నారులకు సంపూర్ణ పోషక విలువలు లభ్యమవుతాయని ఆమె అన్నారు. అన్ని అంశాల్లో రాష్ట్రస్థాయిలో ముందుండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చిరుధాన్యాల ను స్వీకరించి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. అదేవిధంగా కిశోర బాలికల్లో ఉన్న రక్తహీనత సమ స్యలను అధిగమించి, సమాజంలో మంచి నడివాడిక గల కిషోర బాలి కలను తీర్చి దిద్దేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మి, మెడిటేషన్ తరగతుల శిక్షకులు ఆంజనేయులు, పద్మజ, పోషక అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ విజ్ఞాన్, సఖి కో-ఆర్డినేటర్ సునీత, సీడీపీవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- డీఈఓ గోవిందరాజులు

కందనూలు: ఈ నెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్న పదోతరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీఈవో డాక్టర్ గోవిందరాజులు తెలిపారు. విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. పదోతరగతి పరీక్షలకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గీతాంజలి పాఠశాలల్లో చేసిన పరీక్షాకేంద్రాలను శనివారం పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావుతో కలిసి డీఈవో తనిఖీ చేశారు. జిల్లాలో పదోతరగతి పరీక్షలను షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 3 నుంచి 13 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లాలో 10,572మంది పరీక్షలు రాస్తున్నారనీ,5180 మంది అబ్బాయిలు, 5392 మంది అమ్మాయిలు వారికోసం 61పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డీఈవో తెలిపారు. విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో తెలిపారు. పదోతరగతికి గతంలో 11పరీక్షలున్నాయని, ప్రస్తుతం వాటిని 6 పరీక్షలకు కుదించారని, దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రిఫైనల్ పరీక్షలు నిర్వహించామన్నారు. విద్యార్థులకు హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని డీఈవో సూచించారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు, సైన్స్ పరీక్షను మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయన్నారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు, సైన్స్ పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరుగు తుందని తెలిపారు.



గొర్రెల పంపిణీని పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



కందనూలు: రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం జిల్లాలలో పకడ్బందీగా నిర్వహించే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫ రెన్స్ ద్వార సమీక్ష నిర్వహించారు. రెండవ విడత గొర్రెల పంపిణీ, కంటివెలుగు, ఆరోగ్య మహిళా, జి.ఓ 58, 59,76, 118 ప్రకారం పట్టాల పంపిణీ, రెగ్యులేషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన అంశాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా రెండోవిడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తూ 2017 లో ప్రా రంభించిన మొదటి విడత గొర్రెల పంపిణీలో మిగిలిపోయిన యూనిట్లను ఇప్పటి రెండో విడతలో గ్రౌండింగ్ చేయనున్నట్లు తెలిపారు. 2017లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 52లోని నిబంధనలు ఈ సారి సైతం వర్తిస్తాయన్నారు. ఆయా జిల్లాలకు ఇతర రాష్ట్రాల మార్కెట్ నుంచి ఏ జిల్లాకు ఏ మార్కెట్ నుండి తీసుకురావాలనేది ఇప్పటికే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గొర్రెల పంపిణీలో పారదర్శకత ఉండేందుకు జిల్లాస్థాయి అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని కలెక్టర్లను సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్లు మను చౌదరి, మోతిలాల్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ రమేష్, డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, ఆర్డీవోలు నాగలక్ష్మి, రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : గొర్రెల పంపిణీ పథకం అమలులో కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్ సూచించారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న సందర్భంగా మంత్రి గొర్రెల పంపిణీ పథకం పై పలు సూచనలు చేశారు. ఇప్పటికే యాభై శాతం మందికి గొర్రెల పంపిణీ పూర్తయిందని, మిగతా లబ్దిదారులకు గొర్రెలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ శశికళ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరి త్వరితగతిన పూర్తిచేయాలి

కందనూలు: సీఎంఆర్ రైస్ ఎఫ్సీఐకి తరలించే అంశంపై సంబంధిత రైస్ మిల్లర్లు అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ఉదయ్‌కుమార్ 21-22 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ 6,417 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్, రబీ సంబంధించిన 41,905 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని వెంటనే ఎఫ్ సి ఐ కి నేరుగా అందజేయాలని కలెక్టర్ మిల్లర్లను ఆదేశించారు. పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలీవరి త్వరితగతిన పూర్తి చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ అంశంపై శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. 22 -23 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో పెండింగ్ ఉన్న రైస్ మిల్లులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని సకాలంలో ఎఫ్‌సీఐకి రైస్ డెలివర్ చేయాలని, రైస్ మిల్లర్లు అవసరమైతే సమీపంలో ఉన్న రైస్ మిల్లుకు ధాన్యాన్ని సరఫరా చేసి మిల్లింగ్ త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, డీఎం సివిల్ సప్లై బాలరాజ్, మిల్లర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అనఅర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యపు గొంతు నొక్కే చర్య

నవతెలంగాణ: జోగులాంబ గద్వాల జిల్లా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పై పార్లమెంట్ సెక్రటేరియట్ అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యపు గొంతు నొక్కే చర్య అని అన్నారు. దొంగల పేర్లు మోడీకి ఎందుకు ఉంటాయన్న పదానికి శిక్ష వేయడం తొందరపాటు అయితే ఆ శిక్షకు అప్పీలు చేసుకునే సమయం ఇవ్వకుండా అధర బాధార మోదీప్రభుత్వం అనఅర్హత వేటు వేయడం పాపిస్ట్ చర్య ప్రతిపక్షం దాని గొంతు లేకుండా చేయాలని దుష్ట పథకంలో ప్లాన్ ప్రకారమే మోడీ ప్రభుత్వం ఈ చర్యకు పూనుకున్నది అన్నారు. అనర్హత వేటును రద్దు చేయాలని న్యాయవ్యవస్థ నిక్షిప్తంగా ఉండాలని సిపిఎంఎల్ ప్రజాపంథా నాయకులు కోరారు. కార్యక్రమంలో జమ్మిచేడు కార్తీక్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు హలీం పాషా, హరీష్, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, కోళ్ల అంజి, మధు, ప్రేమ్ రాజు, అశోక్, వెంకటేష్, చంద్రరాములో, ప్రేమరాజ పాల్గొన్నారు.

జిల్లా కోర్టును సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

కందనూలు: నాగర్‌కర్నూలు జిల్లా కోర్టును హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సాంబశివరావు నాయుడు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు,కలెక్టర్ పి ఉదయ్ కుమార్, పుష్పగుచ్ఛం అందజేసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. జిల్లా ప్రధానా న్యాయమూర్తి ఛాంబర్‌ను ప్రారంభించి, జిల్లా ప్రధాన కోర్టు హాల్లో ఏర్పాటుచేసిన నూతన జిరాక్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను హైకోర్టు న్యాయమూర్తి పరిశీలించి ప్రారంభించారు. అనంతరం జిల్లాలోని అన్ని కోర్టుల న్యాయ మూర్తులతో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం తదితర అంశాలపై ఆయన సమావేశమయ్యారు. కేసులసత్వర పరిష్కారానికి న్యాయమూర్తులు చొరవ చూపాలని ఆయన ఆదేశించారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే. స్వరూప, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పుట్ట మౌనిక, కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి కుమారస్వామి, అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి విజయ్ కుమార్ ఉపాధ్యాయ, కొల్లాపూర్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటరమణసుజన్, బార్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు వి. రఘునాథరావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పర్వత్‌రెడ్డి, డీఎస్పీ మోహన్, తాసిల్దార్ భాస్కర్‌పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ- కందనూలు:

అంబేద్కర్ విశ్వవిద్యాలయం డిగ్రీ మొదటి సంవ త్సరం రెండో సెమిస్టర్, ద్వితీయ సంవత్సరం 4వ సెమిస్టర్, తృతీయ సంవత్సరం 6వ సెమిస్టర్ తరగతులు ఏప్రిల్ 2వ తేదీ నుంచి నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో ప్రారంభమవుతాయని జిల్లా అంబేద్కర్ లెర్నర్ సపోర్ట్ సెంటర్ సమన్వయ అధికారి షేక్ కాజ బి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ట్యాంక్ బండ్ ప్లాంటేషన్‌ను పరిశీలించిన స్టేట్ టీం


నవతెలంగాణ- ఊట్కూర్ :

మండలంలోని చెరువు దగ్గర ట్యాంక్ బండ్ ప్లాంటేషన్‌ను శనివారం సీఆర్‌డీవో కార్యాలయం స్టేట్ టీం పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేట్ టీం సభ్యులు నాగభూషణ్, మహేష్‌కుమార్, శివకుమార్, స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి ఏపీవో ఎల్లయ్య ఈసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సినిమా దర్శకుడు బహిరంగ క్షమాపణ చెప్పాలి

నవ తెలంగాణ-అలంపూర్

దసరా సినిమా తీసిన దర్శకుడు బహిరంగ క్షమాపణ చెప్పాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ.. దసరా సినిమాలో అంగన్వాడీ టీచర్ పాత్రలో వెన్నెల క్యారక్టర్ చేసిన సినిమా హీరోయిన్ ఒక సందర్భంలో కోంగులో కోడి గుడ్లు దాచుకొని దొంగతనం చేస్తున్నట్లు సన్నివేశం చిత్రీకరించారని ఈ సన్నివేశం అంగన్వాడీలను కించ పరిచే విధంగా ఉందని, ఆ సన్నివేశాన్ని తీసివేయాలని డిమాండ్ చేశారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, సుప్రీం కోర్టు, కాగ్ నివేదికలు ఐసీడీఎస్ లో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్లు మాత శిశు సంరక్షణ కొరకు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని ప్రసంశించడం జరిగిందన్నారు. ఈ సినిమాలో తీసిన దర్శకుడు దర్శకుడు అంగన్వాడీలకు బహిరంగ క్షమాపణ చెప్పి ఆ సన్ని వేషాన్ని తొలగించాలని, ఇటువంటి సినిమాలపై రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇటువంటి సినిమాలు తీయకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ, లక్ష్మీ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో..

కందనూలు: దసరా సినిమా నుంచి అంగన్వాడీలను దొంగలుగా చూపించే సన్నివేశాన్ని తొలగించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతమ్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా సినిమాలో అంగన్వాడీ టీచర్లను దొంగలుగా చిత్రీకరించారని దాని ద్వారా అంగన్వాడీల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా సినిమాపై సెన్సార్ బోర్డు చర్యలు తీసుకోవాలని సినిమాలో ఆ సన్నివేశాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కో-శాధికారి అశోక్ అంగన్వాడీ యూనియన్ నాయకురాలు భాగ్యమ్మ జయమ్మ లక్ష్మమ్మ, భారతి, వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

రోజువారి కూలీ 180 రూపాయలు ఇవ్వాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేట టౌన్: ఉపాధి హామీ పనిదినాలను పెంచాలని, ఉపాధి హామీ రోజువారి కూలీ 180 రూపాయలు ఇవ్వాలని పేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉపాధి హామీ, పల్లె ప్రగతి, హరితహారం కార్యక్రమాలపై జెడ్పీసీఈవో, డీపీవో, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీలో అవసరమైన పని సృష్టించా లని ప్రతి గ్రామంలో పని కావాలనుకున్న వారి అందరికీ పనికల్పించాలన్నారు. కూలీలు పనిచేసిన వారం రోజులలో ఎఫ్టీవో జనరేట్‌చేసి పనిచేసిన కాలానికి ఎన్ని డబ్బులు రావాలో అట్టి ఫ్లేస్లిప్ చేతికి ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేసిన పనికి డబ్బులు వెంటనే చెల్లిస్తే నమ్మకం కలిగి పని చేయడానికి ఆసక్తి చూపిస్తారన్నారు. ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు సగటున 155 నుండి 164 రూపాల్లో వస్తుందని ఇకనుండి రోజుకు 180 రూపాయలకు తగ్గకుండా చూడాలని ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని హరితహారం లో నాటిన మొక్కలను సంరక్షించాలని పంచాయతీ సెక్రటరీతో మాట్లాడాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పంచాయతీ సెక్రెటరీలతో ఈ విషయంలో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జెడ్పీ సీఈవో జ్యోతి, డీపీవో మురళి, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాష ప్రమాణాల పెంపునకు కృషిచేయాలి

- జిల్లా మానిటరింగ్ ఆఫీసర్

ఊట్కూర్: ఆంగ్ల భాష ప్రమాణాల పెంపుకు కృషిచేయాలని జిల్లా అకాడమీ మాని టరింగ్ ఆఫీసర్ విద్యసాగర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మం డలం నాగిరెడ్డిపల్లి పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన విద్యార్థుల విద్యాప్రమాణాల స్థాయిని పరీక్షించారు. పాఠశాల స్థాయిలో నెల వారిగా ఎఫ్ఎల్ఎన్ పరీక్షాపత్రాలను పరిశీలించారు. విద్యార్థుల్లో తెలుగులో కేవలం చదవడం ప్రమాణంపై మాత్రమే కాక ధారాళంగా చదవడం, చదివింది అర్థంచేసుకొని చెప్పడం, సొంతంగా 5వా క్యాలున్న పేర రాసేలా ప్రమాణాలు పెంపొందించాలన్నారు. ప్రధానో పాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతం పెరుగుటకు తగు సూచనలు, చేశారు విద్యార్థుల్లో ఆంగ్ల భాషా ప్రమాణాలు పెంపొందాలని సూచించారు. అదేవిధంగా మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థులను తెలుగు పాఠం చదివించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, మండల ఆర్‌పీ శ్రీకాంత్, అల్ కోర్ట్ ఎన్‌జీవో జిల్లా కో-ఆర్డినేటర్ అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ మాటలన్నీ అవాస్తవాలు

అచ్చంపేటరూరల్ : మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ చేస్తున్న ఆరోపణలన్నీ అబద్ధాలు, అవాస్తవాలు అని జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పోకల మనోహర్ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అచ్చంపేట వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి 2014లో తమ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రపోజల్ పెడితే 2015 సంవత్సరంలో అప్పటి ఆరోగ్య శాఖమంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రిని మంజూరు చేయగా 2016 సంవత్సరంలో శంఖుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. నీ హయంలో అచ్చంపేట ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా, ఈ ప్రాంత ప్రజలను పట్టించుకున్న పాపాన లేదని వంశీ కృష్ణనుద్దేసించి విమర్శించారు. మున్సిపల్‌చైర్మన్ నరసింహగౌడ్, వైస్ చైర్మన్ శైలజ, విష్ణు వర్ధన్‌రెడ్డి, అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, కౌన్సి లర్లు రమేష్ రావు, పులిజాల రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, నాయకులు గంట్ల సురేష్, లక్ష్మీనరసింహారెడ్డి, బెల్లి బాలరాజు, బెల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం చేయాలి

వంగూరు: ఆత్మీయ సమ్మేళనం సభ విజయవంతం చేయాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 10 గంటలకు వంగూర్ గెట్ వద్ద ఉన్న వైపీ ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమే తంగా పాల్గొనాలని వారు సూచించారు.

ప్రజా ఆరోగ్యం గురించి మాట్లాడితే విమర్శలా

- యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రేణయ్య

అచ్చంపేట రూరల్ : పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని చెప్పితే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పై వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రేణయ్య ప్రశ్నించారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధ్యత గల ప్రతిపక్ష నేతగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి వంశీకృష్ణ ప్రభుత్వాసుపత్రిని సందర్శించి సౌకర్యాల లేమీని, అందుబాటులో లేని డాక్టర్లను, మందుల కొరతను గుర్తించి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని చెప్పితే బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ వంశీకృష్ణ పై వ్యక్తిగత దూషణకు దిగడం సరికాదని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో వైద్యం అందక చాలామంది సుదూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతూ, ప్రైవేట్ దవఖానాలకు వెళ్లలేక ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా వైద్యం పైన దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైలారం సర్పంచ్ శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతటి మల్లేష్, ఖాదర్, కృష్ణ ఎన్ఎస్‌యుఐ నాయకులు సంతోష్, శివ, రవీందర్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు యూనిట్ మిషన్ల పంపిణీ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని సాతాపూర్‌లో శనివారం కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్‌రెడ్డి సహకారంతో యూనిట్ లో పెట్టుకున్న లోన్స్‌లో వచ్చినటువంటి రెండు యూనిట్ల కుట్టు మిషన్లను లబ్దిదారులకు సాతాపూర్ యువ నాయకులు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జుల పర మేష్ యూనిట్ లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుట్టపాగురాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పుట్టపాగు మధు, రాంప్రసాద్, లింగస్వామి యాదవ్, గడ్డి కోపుల కుర్మయ్య, డిజె శివ, పరశురాముడు, గాజుల శీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బహుజనులంటే చిన్నచూపు ఎందుకు..

- గొంగళ్ల రంజిత్ కుమార్

గట్టు: మండలంలోని శనివారం ఉదయం ఆలూరు, పెంచికలపాడు, గ్రా మాల మీదుగా సాగిన ఆత్మగౌరవ పాదయాత్ర మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత ఆరగిద్ద, గొర్లఖాన్ దొడ్డి, తప్పెట్లమొర్సు, తాటికుంట గ్రామం వరకు కొనసాగింది. పెంచికలపాడు గ్రామ శివారులోని రైతు వ్యవసాయ పొలంలో పంట పొలంలో ఉన్న కూలీలతో గొంగళ్ల రంజిత్ కుమార్ కాసేపు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బహుజన ప్రజలందరినీ గ్రామ గ్రామాన ఐక్యమత్యం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తున్నామన్నారు. హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, గట్టు మండళ్ల అధ్యక్షుడు బలరాం, ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్,నాయకులు వెంకట్రాములు, జమ్మన్న, నర్సింహులు, రఘుపతి, నాగేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.